వాహనాలు ఢీకొని.. ఇద్దరి మృతి

సుల్తాన్‌బజార్,నవంబర్ 17: ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఈ ప్రమాదం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసా చారి కథనం ప్రకారం.. ఎంజీబీఎస్ వెనుక కాలికబర్ ప్రాంతానికి చెందిన రాందాస్ నాయక్వాడే (32) ర్యాపిడో డ్రైవర్. శనివారం రాత్రి 11.30 గంటల సమయంలో మోటార్ సైకిల్‌పై ఇంటి నుంచి బయలు దేరాడు. ఒక కస్టమర్‌ను డ్రాప్ చేసే క్రమంలో కాచిగూడ ఎక్స్ రోడ్ నుంచి బయలుదేరి.. హెచ్‌పీ పెట్రోల్ పంప్ వద్ద కుత్బీగూడ వైపు వెళ్లేందుకు కుడి మలుపు తిరుగుతుండగా.. కాచిగూడ రైల్వే స్టేషన్ వైపు నుంచి నంబర్ ప్లేట్ లేని యమహా వాహనంపై అతివేగం, నిర్లక్ష్యంగా దూసుకొచ్చిన ఓ యువకుడు రాందాస్ వాహనాన్ని ఢీకొట్టాడు. రెండు వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. స్థానికులు గమనించి రాందాస్‌ను చికిత్స నిమిత్తం బర్కత్‌పురలోని సీసీ ష్రాఫ్ ఆస్పత్రికి తరలించగా.. అక్కడి వైద్యులు పరీక్షించి రాందాస్ మృతి చెందినట్లు తెలిపారు. ఇదిలాఉండగా.. వేగంగా యమహాపై వచ్చిన యువకుడు రాజన్న– సిరిసిల్లా జిల్లాకు చెందిన చంద్రశేఖర్ (20)గా పోలీసులు గుర్తించారు. అతడిని ఉస్మానియా దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడని ఇన్‌స్పెక్టర్ వివరించారు. ఎస్‌ఐ నరేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో.. స్వర్ణం సాధించిన నార్సింగి చిన్నారి

పుణెలో జరిగిన పోటీల్లో స్వర్ణ పతకాన్ని నిర్వాహకుల చేతుల మీదుగా అందుకుంటున్న అన్విక తదితరులు

మణికొండ, నవంబర్ 17: అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో ఆరేండ్ల చిన్నారి అన్విక స్వర్ణపతకాన్ని సాధించి తన సత్తా చాటింది. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన జల్లి అన్విక స్థానిక భాష్య బ్లూమ్స్ పాఠశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది. రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో భాగంగా పాఠశాలలో నిర్వహించిన 8వ జేకేఎన్ఎస్‌కేఐ ఆధ్వర్యంలో గత నెలలో జరిగిన పోటీల్లో సత్తా చాటి అంతర్రాష్ట్ర పోటీలకు జల్లి అన్విక ఎంపిక య్యింది. కాగా, ఆదివారం మహారాష్ట్రలోని పుణె బాల్యవాడి శివ ఛత్రపతి ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో అన్విక తలపడ్డారు. హోరాహోరీగా సాగిన కరాటే పోటీల్లో చిన్నారి అన్విక స్వర్ణపతకాన్ని సాధించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లితండ్రులు దివ్యరాణి, రాజీవ్‌గాంధీ ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచే అన్విక కరాటే పోటీల్లో సత్తా చాటి మొదటిసారి స్వర్ణ పతకంతో ఇంటికి వస్తుండటంపై కుటుంబ సభ్యులు, నార్సింగి వాసులు సంబురాలు చేసుకున్నారు.

ప్రీ లాంచింగ్ పేరుతో మోసాలు

రియల్ వ్యాపారి ఇంటి ఎదుట బాధితుల ఆందోళన

ఎమ్మెల్యే కాలనీలో భారతీ బిల్డర్స్ సంస్థ యజమాని సునీల్‌కుమార్ అహుజా నివాసం ఎదుట బాధితుల ఆందోళన

బంజారాహిల్స్, నవంబర్ 17: ప్రీ లాంచింగ్ ఆఫర్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థ తమను మోసం చేసింది. చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ బాధితులు ఆందోళనకు దిగారు. వివరాలిలా ఉన్నాయి.. భారతీ బిల్డర్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ కొంపల్లి పరిధిలో ఆరున్నర ఎకరాల్లో ప్రాజెక్ట్ చేపట్టింది. ప్రీ లాంచింగ్ ఆఫర్ కింద తక్కువ ధరకు ప్లాట్స్ అంటూ నమ్మించిన సంస్థ ప్రతినిధులు సుమారు 400 మంది వద్ద నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేశారు. అయితే, నాలుగేండ్లు పూర్తయినా ప్రాజెక్టు పనులు ప్రారంభించకపోవడంతో సంస్థ ఉద్యోగులు గతంలోనే పలుమార్లు ఆందోళనకు దిగారు. కాగా, బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎమ్మెల్యే కాలనీలో నివాసముంటున్న సునీల్‌కుమార్ అహుజా అనే వ్యాపారి సంస్థలో పెట్టుబడి పెట్టానని, బాధితులకు న్యాయం చేస్తానని నమ్మబలికాడు. కొన్నాళ్ల తర్వాత భారతీ బిల్డర్స్ సంస్థను తన పేరుపై మార్చుకున్నాడు. అయితే, బాధితులకు డబ్బులు తిరిగి ఇవ్వకుండా వేధిస్తుండటంతో వీరంతా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఆర్థిక నేరాల విభాగంలో ఫిర్యాదు చేశారు. నెలలు గడిచినా నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోలేదు. డబ్బులు రాకపోవడంతో వారంతా ఆదివారం ఎమ్మెల్యే కాలనీలోని సునీల్ కుమార్ నివాసం ఎదుట ఆందోళన చేపట్టారు. సునీల్‌కుమార్ అహుజాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పొరపాటున మరో సెంటర్‌కు..

పోలీసు వాహనంలో పరీక్షా కేంద్రానికి..

మలక్‌పేట, నవంబర్ 17: గ్రూప్– 3 పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ మహిళ (బాలింత).. తాను పరీక్ష రాసే సెంటర్ కాకుండా పొరపాటున మరో సెంటర్‌కు వెళ్లింది. తాను పరీక్ష రాసే సెంటర్ కాదని తెలుసుకొని ఆందోళనకు గురైంది. ఆమెను గమనించిన పోలీసు అధికారులు విషయం తెలుసుకున్నారు. పోలీసు వాహనంలో పరీక్ష కేంద్రానికి సకాలంలో తీసుకువెళ్లి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. ఆదివారం గ్రూప్–3 పరీక్ష రాసేందుకు ఓ మహిళ (బాలింత) తన తల్లితో కలిసి పసిగుడ్డును ఎత్తుకొని దిల్‌సుఖ్‌నగర్‌లోని నోబుల్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌కు వచ్చింది. అక్కడ హాల్ టికెట్‌ను పరిశీలించిన సెంటర్ సిబ్బంది.. ఆ సెంటర్ కాదని, నోబుల్ కళాశాల (మరో కళాశాల) సెంటర్ అని చెప్పారు. దీంతో ఆ మహిళ కంటతడి పెట్టుకుంది. పరీక్ష రాస్తానో.. లేదో నన్న భయంతో ఏడుస్తూ ఉండటాన్ని గమనించిన మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. బాలింతను, పసిగుడ్డును ఎత్తుకున్న తల్లిని పోలీసు వాహనంలో ఎక్కించుకొని సకాలంలో న్యూ నోబుల్ కళాశాల సెంటర్ వద్దకు తీసుకెళ్లారు. పోలీసుల సాయంతో సకాలంలో వెళ్లిన ఆమె పరీక్ష రాసింది. పోలీసులు చేసిన సహాయానికి బాలింత, ఆమె తల్లి కృతజ్ఞతలు తెలిపారు.

బైక్ అదుపుతప్పి.. యువకుడి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 17: పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా.. రోడ్డుపై బైక్ అదుపుతప్పి పుట్‌పాత్‌పై ఉన్న కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టిన యువకుడు తీవ్ర గాయాలతో మృతి చెందాడు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. మాదాపూర్‌లోని చందానాయక్ తండా నివాసి ప్రదీప్ (25) హఫీస్‌పేటలోని ఓ కంపెనీలో పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే తన బైక్‌పై డ్యూటీకి వెళ్లిన ప్రదీప్.. పనిముగించుకుని తిరిగి వస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజాము 3.30 గంటల సమయంలో కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్– 7 హిందూ ఫార్చ్యూన్స్ ఫిల్డ్ మీదుగా వెళ్తుండగా బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన పుట్‌పాత్‌పై ఉన్న కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టాడు. తల, ఛాతికి తీవ్ర గాయాలై ప్రదీప్ అక్కడికక్కడే మృతి చెందాడు. సహ ఉద్యోగి గమనించి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

9,60,656 కుటుంబాల సర్వే మాత్రమే పూర్తి

సిటీబ్యూరో, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే నత్తనడకన సాగుతున్నది. 9వ తేదీన ప్రారంభించిన సర్వే ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుంది. 29 లక్షల కుటుంబాలు లక్ష్యంగా సర్వే ప్రారంభం కాగా.. తొమ్మిది రోజుల వ్యవధిలో 9,60,656 కుటుంబాల సర్వే పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ ఎన్నికను ఆపాలి

అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న చాముండేశ్వరీ నాథ్ వినతి

ఎన్నికలను వెంటనే నిలిపివేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరుతున్న అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న చాముండేశ్వరీ నాథ్

హైదరాబాద్ ఆట ప్రతినిధి, నవంబర్ 17: తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఈ నెల 21న జరిగే తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ ఎన్నికలను వెంటనే ఆపాలని అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న చాముండేశ్వరీ నాథ్ తెలంగాణ స్పోర్ట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్‌ను కోరారు. ఎన్నికల ఓటర్ లిస్ట్‌ను ఐఓఏ పన్ మెన్ కమిషన్ దర్యాప్తు అనంతరం.. ఎన్నికల ఓటర్ జాబితా సరి చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఇండియా ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఏ) ఎన్నికల పర్యవేక్షకుడిని నియమించలేదని, ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఏపీ.జితేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారుగా క్యాబినెట్ ర్యాంకులో ఉండడంతో ఆయన పోటీ చేయడానికి అర్హుడు కాదని, గతంలో హెచ్‌సీఏ అధ్యక్షుడిగా పోటీ చేసిన వివేక్‌ను అనర్హులుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడున్న మాజీ కార్యవర్గానికి తెలంగాణ స్పోర్ట్స్ ఐటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటికీ ఒక్కరోజు కూడా బాధ్యతలు నిర్వహించలేకపోయారని చాముండేశ్వరీనాథ్ అన్నారు. మాజీ కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ తనకు అనుకూలంగా ఉన్న వారిని టీఓఏ ఓటర్ లిస్ట్‌లో ఉంచి.. మిగతా వారిని తీసేయడం బాధాకరమన్నారు.

హామీ ఇచ్చి ఏడాది దాటింది.. పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఆట ప్రతినిధి, నవంబర్ 17: జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కోచ్‌లను గ్రేట్–3 ఉద్యోగులుగా అధికారంలోకి వచ్చిన ఒక నెలలో ప్రకటిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఏడాది దాటుతున్నా ఇప్పటికీ పట్టించుకోవడంలేదని కోచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.

నియామకాలకు కృషి చేస్తా: మధుయాష్కి గౌడ్

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కోచ్‌లను గ్రేట్–3 ఉద్యోగులుగా నియామకాల కోసం సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తానని, నియామకాల కోసం కృషి చేస్తామని పార్లమెంట్ మాజీ సభ్యుడు మధుయాష్కి గౌడ్ అన్నారు. ఆయన నివాసంలో కలిసిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోచ్‌ల సంఘం ప్రతినిధుల బృందానికి ఆయన హామీ ఇచ్చారు.

రోడ్డు నిర్మాణాన్ని ఆపాలి

విజయదుర్గానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మాట్లాడుతున్న విజయదుర్గానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

దుండిగల్, నవంబర్17: బాచుపల్లి మండల పరిధిలోని విజయదుర్గానగర్‌లో రోడ్డు నిర్మాణ పనుల పేరిట చేపట్టిన ఆక్రమణలను తక్షణమే నిలిపివేయాలని ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆదివారం విజయదుర్గానగర్ ప్లాట్స్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బాచుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 51, 52లో సుమారు 30 ఎకరాల స్థలంలో వెంచర్ చేశారని, శ్రీలక్ష్మీ హౌజింగ్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ సుమారు 30 ఏండ్ల కిందటే వెంచర్ చేసి.. నెలనెలా వాయిదాల రూపంలో సుమారు 400 మందికి ఓపెన్ ప్లాట్లను విక్రయించి, రిజిస్ట్రేషన్ కూడా చేసిందన్నారు. అప్పట్లోనే తాము ఒక్కొక్క ఇంటి స్థలానికి దాదాపుగా రూ. 40వేల వరకు చెల్లించామన్నారు. ఈ స్థల వివాదం కోర్టులో ఉన్నదని తెలిపారు. ఓ పక్కన తాము ప్రభుత్వంతో కోర్టు ద్వారా కొట్లాడుతున్నామన్నారు. పక్కనే ఉన్న సర్వేనంబర్ 48,49లో అపార్ట్‌మెంట్లు నిర్మించిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి అపార్ట్‌మెంట్ల విక్రయాల కోసం ఇటీవల విజయదుర్గానగర్ నుంచి రాత్రికి రాత్రే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారన్నారు. దీనికి తామంతా అభ్యంతరం తెలిపినా వినిపించుకోవడం లేదన్నారు. విజయదుర్గానగర్ స్థలంపై వారికి ఎటువంటి హక్కులేదన్నారు. ఇదేమని అడిగితే భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. కోట్లాది రూపాయల విలువజేసే ప్లాట్లను కేవలం రూ.15 నుంచి 20 లక్షలకే విక్రయించాలని భయపెడుతున్నారని వాపోయారు. సదరు రియాల్టర్ల నుంచి తమను జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు రక్షించాలని, అదే సమయంలో తమ వెంచర్ నుంచి అక్రమంగా రోడ్డు వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పైగా కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో పనులు ఎలా చేపడుతారని ప్రశ్నిస్తే.. ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు న్యాయం జరిగే దాకా పోరాడుతాం

రిజిస్ట్రేషన్ల నిలిపివేతకు వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి, తదితరులు

మల్కాజిగిరి, నవంబర్ 17: ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్లను నిలిపివేస్తూ జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మౌలాలి డివిజన్ సుధానగర్, మోడల్ కాలనీ, న్యూ వేంకటేశ్వర నగర్, ద్వారకామయి కాలనీ ఫేస్–2 కాలనీ ప్రజలు ఆదివారం నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, 30 ఏండ్ల కిందట ఏర్పాటైన కాలనీలకు ప్రభుత్వం రోడ్లు, డ్రైనేజీ, నల్లా కనెక్షన్లు ఇచ్చిందని, ప్రజలు ప్రభుత్వానికి అన్ని పన్నులు కడుతున్నారని అన్నారు. హఠాత్తుగా రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తూ వక్ఫ్ బోర్డు ప్రకటించడం ప్రభుత్వ అనాలోచిత చర్య అని అన్నారు. వక్ఫ్ బోర్డు ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ ప్రభుత్వంపై ప్రజల పక్షాన పోరాడుతామని, అవసరమైతే హైకోర్టు, సుప్రీం కోర్టుకు వెళ్తామన్నారు.

భద్రత, సాధికారతలో ఒకడుగు ముందుకేశాం

జీతో లేడీస్ వింగ్ హైదరాబాద్ సంస్థ చైర్‌పర్సన్ సుధా కిమ్టీ

ట్రెజర్ హంట్ అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న జీతో లేడీస్ వింగ్ హైదరాబాద్ సంస్థ చైర్‌పర్సన్ సుధా కిమ్టీ

సుల్తాన్ బజార్, నవంబర్ 17: మహిళా సాధికారత, మహిళలపై హింసను నిర్మూలించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంపొందించడానికి 'వావ్ వుమెన్ ఆన్ వీల్స్ ట్రెజర్ హంట్'ను రూపొందించడం జరిగిందని జీతో లేడీస్ వింగ్ హైదరాబాద్ సంస్థ చైర్‌పర్సన్ సుధా కిమ్టీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం అబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్‌లో మహిళలు, బాలికలపై అఘాయిత్యాలను అరికట్టేందుకు గాను జార్జ్ గ్రామర్ స్కూల్ నుంచి సికింద్రాబాద్ క్లబ్ వరకు ట్రెజర్ హంట్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామర్ స్కూల్‌లో జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా చేపట్టే చర్యలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. మహిళల కోసం సురక్షితమైన సాధికారత కలిగిన సమాజాన్ని రూపొందించేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ భీష్మ, సంస్థ కార్యదర్శి టీనా, అనిత రంకా, నీతూ, రాఖీ, మధు, రేఖ కిమ్టీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

HDB FINANCIAL SERVICES

HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పూర, అహ్మదాబాద్-09

శాఖ కార్యాలయం: M/s HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజి PSR టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(రుణగ్రహీత/ సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజలకు) (SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)

HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **''ఎలా ఉన్నది అలా''** మరియు **''అక్కడ ఏది ఉంటే అది''** ప్రాతిపదికన సదరు ఆస్తులను విక్రయించుటకు హక్కుతో సహా దిగువ తెలిపిన లోన్ అకౌంట్ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సదరు ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

దరఖాస్తుదారు మరియు సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) గడ్డం వినోద్ రెడ్డి, F.No.C/6 ట్రెండ్‌సెట్ విల్లా రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, 2) గడ్డం మేఘన రెడ్డి, F.No.C/6 ట్రెండ్‌సెట్ విల్లా రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, 3) గడ్డం వినోద్ రెడ్డి, రెండవ అంతస్తు, ఇం.నెం.4-1-327 నుండి 337/బి, సాగర్ ప్లాజా ట్రూప్ బజార్, ఆబిడ్స్ రోడ్, హైదరాబాద్-500055.

అకౌంట్ నెం.4124164, బకాయి మొత్తం: 21 ఏప్రిల్ 2023 నాటికి రూ.10,55,71,697.67 (పది కోట్ల యాభై లక్షల డెబ్భై ఒక్క వేల ఆరు వందల తొంభై ఏడు రూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే) + పూర్తిగా చెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీ/ అనుషంగిక ఖర్చులు/ వ్యయాలతో.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: లేవు.

స్థిరాస్తుల వివరాలు: సెక్యూరిటీల షెడ్యూల్ I: ట్రూప్ బజార్, ఆబిడ్స్ రోడ్, హైదరాబాద్-500055, టిఎస్ వద్ద గల, ''సాగర్ ప్లాజా''గా పేరొందిన ఇం.నెం.4-1-327, 4-1-335/1, 4-1-335/2, 3-1-336, 4-1-337 కలిగిన ఆస్తిలో 4440.64 చ.గజాలు కామన్ ఏరియా మరియు 13877 చ.అ. మొత్తం ప్లింత్ ఏరియాలో 32% కామన్ ఏరియా మరియు 631.26 చ.మీటర్లకు సమానమైన లేదా 7007 చ.అ. ప్లింత్ ఏరియా కలిగిన అన్ని కట్టడాలతో సహా, GHMC ఇం.నెం.4-1-331/ఎ కలిగిన రెండవ అంతస్తులో పోర్షన్ యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** పొరుగువారి/ వెండార్స్ పోర్షన్, **పడమర:** ఖాళీ.

రిజర్వు ధర	బయానా	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది & సమయం	బయానా చివరి తేది & సమయం
రూ. 4,33,52,701/-	రూ. 43,35,270/-	రూ. 1,00,000/-	03.12.2024న ఉ.11 గం. నుండి మ.12 గం.వరకు	02.12.2024న సా.04.30 గం.వరకు

టెండర్-కమ్-వేలం అమ్మకం నియమ నిబంధనలు:

1) **వేలం అమ్మకం 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో పై పట్టికలో తెలిపిన తేదీలలో వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ''ఆన్‌లైన్ ఇ-వేలం'' బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.**

2) కాగోరు బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా **(https://www.bankeauctions.com**తో పేరును రిజిస్టర్ చేసుకొని ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) ద్వారా వారి బయానాను దాఖలు చేయవచ్చును. సదరు బయానా పైన తెలిపిన **''HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్''** పేరున తీసిన, రిజర్వు ధరలో 10% బయానా నిమిత్తం ఆర్టర్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించాలి. వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) అయిన తర్వాత కాగోరు బిడ్డరు/ కొనుగోలుదారు బిడ్ తిరస్కరించబడకుండా ఉండి, బిడ్ డాక్యుమెంట్స్ అనగా i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, ii) PAN కార్డ్ కాపి, iii) గుర్తింపు రుజువు/ చిరునామా రుజువు (KYC) అనగా ఓటర్ ఐడి కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలగునవి యొక్క సెల్ఫ్-అటెస్టెడ్ కాపి దాఖలు చివరి తేది మరియు సమయంలోగా వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన సదరు డాక్యుమెంట్స్ కాపీలను పొందవలసి ఉంటుంది. పూర్తి చేసిన మరియు సంతకంచేసిన తర్వాత అనెగ్జర్-II & III యొక్క అప్‌లోడింగ్ స్కాన్డ్ కాపి (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) కూడా అవసరం.

3) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ క్రియేటింగ్, అప్‌లోడింగ్ డేటా, బిడ్ డాక్యుమెంట్ల దాఖలు, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌పై శిక్షణ/ డెమన్‌స్ట్రేషన్‌లో అవసరమైన సహాయం కోరుతున్న కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: మెసర్స్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్ 2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం.301, గుర్గావ్, హర్యాణ, పిన్: 122015, ఇమెయిల్: support@bankeauctions.com, సపోర్ట్ హెల్ప్‌లైన్ నెంబర్స్: 124-4302020/21/22/23, 7291981124/ 1125/1126, సేల్స్ ఎంక్వైరీస్: sales@bankeauctions.com, 7291981129.

4) కాగోరు బిడ్డర్లు వేలం కొరకు స్వయంగా హాజరు కావలెను మరియు స్వయంగా పాల్గొనవలెను మరియు అతను తన కొరకు బిడ్డింగ్ చేస్తున్నట్లుగా ప్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వవలెను. అధీకృత వ్యక్తి అనుమతించబడరు.

5) కాగోరు బిడ్డర్లు మేనేజర్, **HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ చిరునామా: శ్రీ బాలాజి PSR టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016** నుండి **టెండర్ ఫారాలను పొందవచ్చును, వేలం ప్రదేశం: HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజి PSR టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016.**

6) కాగోరు బిడ్డర్లు ప్రకటించబడిన టెండర్-కమ్-వేలం యొక్క **02.12.2024**న లేదా ఆలోగా **HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** పేరున తీసిన, రిజర్వు ధరలో 10% బయానా నిమిత్తం పే ఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్‌తో సహా, అధీకృత అధికారి, **HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**కు అడ్రస్ చేసిన సీల్డ్ ఎన్వలప్స్‌లో నిర్దిత టెండర్ ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను.

7) ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారులు సంప్రదించండి: M/s **HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ చిరునామా: శ్రీ బాలాజి PSR టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016, అధీకృత అధికారి ఎ.నర్సింగ్‌రావు (9703554646) మరియు పి.క్రిష్ణ ప్రదీప్ (9059000515). ఆస్తి/ఆస్తులు ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు ఉన్నవి ఉన్నట్లుగా నిబంధన ప్రాతిపదికన విక్రయించబడును.**

8) సీల్డ్ టెండర్లు టెండర్-కమ్-వేలం అమ్మకం ప్రకటన 03.12.2024న ఉ.10.30 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో తెరువబడును. ఇది క్లోజ్డ్ టెండర్ల ద్